క్లుప్తంగా

ఆక్రమణలు తొలగించకుంటే ఆందోళన



రుద్రూర్: ప్రభుత్వ స్థలాల్లో చేపడుతున్న ఆక్రమణలు తొలగించకుంటే ఆందోళనలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓమయ్య హెచ్చరించారు. కెనాల్ బౌండ్రీలు, ప్రభుత్వ స్థలాల రక్షణకు కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. కొందరు కెనాల్ బౌండ్రి ఆక్రమించడంతో రైతాంగానికి పంటకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆక్రమణలకు పాల్పడిన వారికి నోటీసులు ఇచ్చి తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ఆనంద్, నవీన్, రాజు, రాములు, మిర్జాపురం సాయన్న, పోచిరాం, హవగిరిరావు దేశాయ్, సాయిలు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ అధ్యక్షుడిగా నవభోజరాజ్ ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: పెర్కిట్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ(వీడీసీ) అధ్యక్షుడిగా బచ్చేవాల్ నవభోజరాజ్ ఆదివారం ఎన్నికయ్యారు. పెర్కిట్ క్షత్రియ సమాజ్‌లో ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న నవభోజరాజ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం భోజరాజ్‌ను పెర్కిట్ క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు నారాయణ, సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కర్తన్ రాజ్‌కుమార్, గట్టడి ప్రవీణ్, సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పూర్తి చేయండి



బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు ముందుకు సాగక పోవడంపై కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి నిధుల సమస్య లేకుండా చూస్తామని వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. స్థానిక వేంకటేశ్వర ఆలయంలో హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ



పెర్కిట్: పెర్కిట్‌లో ఆదివారం ఎస్‌జీటీయూకు సంబంధించిన నూతన డైరీని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటరమణ, ప్రవీణ్, బంటు, ఆనంద్, సోమయ్య, నరేశ్, ప్రవీణ్ గౌడ్, శ్యాం సుందర్, మధుసూదన్, మోహన్, నరేందర్, అరవింద్, ప్రదీప్, శ్రీనివాస్, బసంత్, రాజారామ్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



బాల్కొండ: కిసాన్‌నగర్‌కు చెదిన నిజామొద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఆయన చికిత్స కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన ఎల్‌వోసీని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆయన వెంట నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఆర్థికసాయం..

వేల్పూర్: రామన్నపేట్‌లో గడ్డం వినయ్‌కుమార్ కొడుకు వర్షిత్ వైద్యం కోసం వేల్పూర్‌కు చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ. 5 వేల ఆర్థికసాయం ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బాలసాయిలు, ప్రవీణ్, లింబాద్రి, జైపాల్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం పేర్కొన్నారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తామని తెలిపారు.

రేషన్‌కార్డులపై చిగురిస్తున్న ఆశలు

- వేగంగా కొనసాగుతున్న సర్వే
- అర్హులను గుర్తిస్తున్న అధికారులు



వార్డుల్లో సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్)

ఆర్మూర్‌టౌన్: ఐదేళ్ల నుంచి నూతన రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్‌కార్డు లేని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దీంతో రేషన్‌కార్డు లేని వారు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం సంక్రాంతి తర్వాత నూతన రేషన్ కార్డులు అందజేస్తామని ప్రకటించింది. అందులో భాగంగానే రేషన్‌కార్డు మంజూరైన లబ్ధిదారుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

ఆర్మూర్ పట్టణంలోని 36 వార్డుల్లో మొత్తం 1588 నూతన రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. ఇందులో 36మంది వెరిఫికేషన్ అధికారుల ద్వారా అర్హులను గుర్తిస్తున్నారు. ప్రతి వార్డులో రేషన్‌కార్డు మంజూరైన లబ్ధిదారుల వివరాలు సేకరించి నమోదు చేసుకుంటున్నారు. ఈ వెరిఫికేషన్ ఈనెల 16 నుంచి 20 వరకు కొనసాగుతుందని కమిషనర్ రాజు పేర్కొన్నారు. అలాగే 21 నుంచి 24 వరకు ప్రతి వార్డులో గ్రామసభలు ఏర్పాటు చేసి రేషన్‌కార్డు అర్హుల లబ్ధిదారుల వివరాలు వెల్లడించిన తర్వాత రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ఆర్థికసాయం అందిస్తామని అధికారులు తెలిపారు. అలాగే నూతన రేషన్ కార్డులు రాని వారి వివరాలను సైతం నమోదు చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు పేర్కొంటున్నారు.

అర్హులకే రేషన్‌కార్డులు



సర్వేలో భాగంగా అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అర్హులకే రేషన్‌కార్డులు అందిస్తాం. ఈనెల 21 నుంచి 24 వరకు వార్డుల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రేషన్‌కార్డులను లబ్ధిదారులకు మంజూరు చేస్తాం. – రాజు, మున్సిపల్ కమిషనర్

త్యాగరాజ కీర్తనలు అమృతతుల్యం



మాట్లాడుతున్న ప్రముఖ కవి కాసర్ల నరేశ్



కీర్తనలు ఆలపిస్తున్న సంగీత కళాకారులు

బోధన్: కర్ణాటక సంగీత కవి సామ్రాట్ త్యాగరాజ కీర్తనలు భక్తిరసభరితం, అమృత తుల్యమని వక్తలు అన్నారు. ఆదివారం శక్కర్‌నగర్‌లో ఉన్న కోదండ రామాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక మండల విద్యాధికారి నాగయ్య, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ శంఖానాదం సంగీత విద్వాంసులు నాగేశ్వర శర్మ, జిల్లాకు చెందిన ప్రముఖ వేణు వాయిద్యకారుడు రాకేశ్ వైద్య, ప్రముఖ కవి కాసర్ల నరేశ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గుప్తా, నిజామాబాద్ జ్ఞాన సరస్వతీ ప్రభుత్వ సంగీత పాఠశాల అధ్యాపకురాలు స్వప్న రాణి, ఉత్సవ కమిటీ ప్రతినిధి ప్రతాప్ శ్రీనివాస్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కవి కాసర్ల నరేశ్ త్యాగయ్య కుటుంబ నేపథ్యం, సంగీత, సాహిత్య రచనలు వివరించారు.

ఆరాధనోత్సవంలో త్యాగరాజ పంచరత్న, సంప్రదాయ ఉత్సవ కీర్తనలను సంగీత సాధకులు సామూహికంగా ఆలపించారు. బోధన్, నిజామాబాద్ ప్రాంతాల నుంచి సంగీత సాధనకులు తరలివచ్చారు. సంగీత సాధకులు, కళాకారులకు ఉత్సవ కమిటీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపకలు అందించి సన్మానించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల క్రితం శక్కర్‌నగర్ రామాలయంలో త్యాగరాజ ఆరాధనోత్సవాన్ని మళ్లీ పునఃప్రారంభించే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ సంగీత ప్రవీణులు గోమతి, భక్తులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి



నీలాలో ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు



నందిపేటలో..

రెంజల్/ నందిపేట్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఈ నెల 23న నిర్వహించే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సూచించారు. వేయి గొంతుకలు..లక్ష డప్పులు రథయాత్ర శనివారం రాత్రి రెంజల్ మండలంలోని నీలా గ్రామానికి చేరుకుంది. కళాకారులు ప్రదర్శనల ద్వారా మాదిగల హక్కుల గురించి వివరించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతుకలు..లక్ష డప్పులతో సాంస్కృతిక మహా ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి భూమయ్య, కళాకారులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక రథసారధి యాత్రలో భాగంగా ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా సాంస్కృతిక సారథి ఇన్‌చార్జి మచ్చ దేవేందర్ అన్నారు. ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతుకలు..లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్, సరికెళ పోశెట్టి, చిట్టిబాబు, మారుతి, కలిగోట సంతోష్, ప్రసాద్ గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకుడు తులసికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు పట్వారి తులసి జాతీయస్థాయిలో పుడమి రత్న విశిష్టసేవ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలుర పాఠశాలలో చదువుకున్న స్నేహితులు ఆదివారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. తులసి సేవలు నేటి యువతారానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ ముబిన్ ఆదివారం పేర్కొన్నారు. అర్హత గల మైనారిటీ, మైనారిటీయేతర గల విద్యార్థులు ఆన్‌లైన్, కళాశాలలో వచ్చే నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9154365020, 9493040786, 9494716816 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కేవీపీఎస్ కన్వీనర్‌గా సాయిలు ఎన్నిక

వర్ని: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) వర్ని ఏరియా కన్వీనర్‌గా మోస్రాకు చెందిన పి సాయిలు, కో–కన్వీనర్‌గా వర్నికి చెందిన బి సాయిలు ఎన్నికయ్యారు. ఆదివారం వర్నిలో నిర్వహించిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. దళిత, బహుజన హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని వారు తెలిపారు.

పల్లె గంగారెడ్డికి సన్మానం



పల్లె గంగారెడ్డిని సన్మానిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



గంగారెడ్డిని సన్మానిస్తున్న మోర్తాడ్ నాయకులు

పెర్కిట్/ మోర్తాడ్: జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నియామకమైన పల్లె గంగారెడ్డిని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదివారం అంకాపూర్‌లో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని మోర్తాడ్ బీజేపీ మండల నాయకులు అంకాపూర్‌లో ఘనంగా సన్మానించారు. పసుపు సాగు చేసే రైతులకు సరైన ప్రోత్సాహకాలు అందేలా చూడాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు లోక భూపతిరెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, తీగెల రమేష్, సంఘం అనిల్, జైడి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మామిడిపల్లిలో పాల్గొన్న 2009-10 పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం



తిమ్మాపూర్‌లో 2005-06 పూర్వ విద్యార్థులు

పెర్కిట్/ మోర్తాడ్/ వేల్పూర్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి మిత్రులు అందరూ ఒకేచోట కలవడంతో సంతోషం వ్యక్తం చేశారు. విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, రవీందర్, హనుమాన్లు, శ్రీనివాస్, రాజేశ్వర్, చంద్రశేఖర్, నందా, శైలజ, శ్యామల, పద్మావతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో 2005–2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు. వేల్పూర్ మండలం అంక్సాపూర్‌లో 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.



అంక్సాపూర్‌లో 2005-06 పూర్వ విద్యార్థులు

వాలీబాల్ టోర్నీ విజేత మైనారిటీ యూత్



డొంకేశ్వర్: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వాలీబాల్ టోర్నీ విజేతగా డొంకేశ్వర్ మైనారిటీ యూత్ నిలిచింది. ఈ టోర్నీలో డొంకేశ్వర్‌తో పాటు నందిపేట్, ఆలూరు మండలాల నుంచి మొత్తం 16 టీములు పాల్గొన్నాయి. విన్నర్‌గా మైనారిటీ యూత్, రన్నర్‌గా దత్తాపూర్ టీమ్ గెలుపొందగా ఎస్సై చిరంజీవి నగదు బహుమతిని అందజేసి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిసెరం భూమేశ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్‌రాజ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్, నాయకులు అక్బర్, సుమన్ పాల్గొన్నారు.

రాజ్యాధికారమే బీసీల లక్ష్యం



మాక్లూర్: రాజ్యాధికారమే బీసీల లక్ష్యమని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస రాజేశ్వర్ అన్నారు. ప్రతి గ్రామంలో బీసీ సంఘం ఏర్పాటు చేయాలని ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో నాగయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో ప్రగతిశీల మహిళా సంఘంఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను ఆదివారం నిర్వహించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెవ్వ మాట్లాడుతూ.. మహిళలు పోరాటంలో కూడా ముందుండాలన్నారు. అనంతరం మహిళలకు ముగ్గులు, కుర్చీల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రమ, పుష్పలత, పద్మ, మానస, లావణ్య, లత, గంగామణి, జమున, రామగంగు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



మాక్లూర్: మండలంలోని రాంచంద్రాపల్లిలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 72 మంది ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి వినయ్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కురుమ కులస్తులు గొంగళి కప్పి సన్మానించారు. కార్యక్రమంలో బూరోళ్ల అశోక్, సాయిబాబాగౌడ్, ముక్కెర విజయ్, రవిప్రకాశ్, సక్కి ప్రభాకర్, గున్నం గంగారాం, భూపతి, గంట చిన్నయ్య, శశికుమార్, సుదర్శన్, సాయన్న, రాకేశ్, హన్మాండ్లు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రోత్సాహం



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న మార చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు

పెర్కిట్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ అన్నారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో ఐపీఎల్ సీజన్–3 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీని అందజేశారు. క్రీడాకారులు పోటీల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విఠం జీవన్, పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు పండిత్ పవన్, అమృత్‌రావు, అనంత్‌రెడ్డి, సంతోష్, ముత్తెన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే జాబితాపై అసంతృప్తి

- రీసర్వే చేయాలని పలువురి డిమాండ్

రుద్రూర్: కొత్త రేషన్‌కార్డుల కోసం అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టిన పరిశీలనలో పేర్లు లేని పలువురు నిరాశ చెందుతున్నారు. గత ఐదేళ్లుగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, ప్రజాపాలనలో, కుల గణన సర్వేలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేస్తే క్షేత్రస్థాయి పరిశీలన జాబితాలో తమ పేర్లు లేవని సర్వే బృందం చెబుతోందంటు వాపోతున్నారు. సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచే సమయంలో పేర్లు గల్లంతైనట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సిబ్బంది నిర్లక్ష్యం వహించి ఉంటారని, వారి తప్పిదం వల్ల అర్హులైన వారు నష్టపోవాల్సి వస్తోందని పలువురు పేర్కొంటున్నారు. రుద్రూర్ మండలంలోని సులేమాన్‌నగర్‌లో రేషన్ కార్డుల సర్వేపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ శనివారం జీపీ కార్యాలయంలో కార్యదర్శిని నిలదీశారు. రుద్రూర్‌లో ఇలాంటి తప్పిదాలు జరిగాయి. ఓ గృహిణి నాలుగేళ్లుగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేస్తుండగా జాబితాలో పేరు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగం ఉన్న కుటుంబాల్లోని వ్యక్తుల పేర్లు జాబితాలో దర్శనం ఇచ్చాయి. దీంతో ఓ ఉద్యోగిని 'సాక్షి' ఫోన్ ద్వారా సంప్రదించగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేయలేదని వెల్లడించారు. చిక్కడపల్లిలో దరఖాస్తు చేయని మాజీ ప్రజాప్రతినిధి పేరు రేషన్ కార్డు సర్వే జాబితాలో ఉండడం గమనార్హం. దీంతో తప్పుల తడకగా జాబితా రూపొందించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సర్వేకు ఎక్కువ సమయం లేకపోవడంతో సిబ్బంది జీపీ కార్యాలయంలోనే ఉండి ఫోన్ ద్వారా వివరాలు సేకరించినట్లు పలువురు పేర్కొన్నారు.

విచారణ పూర్తి కాలేదు

రేషన్ కార్డు జాబితా విచారణ పూర్తి కాలేదు. అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయి. ఎవరూ ఆందోళన చెందొద్దు. గ్రామసభలో రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరిస్తాం. విచారణ చేపట్టి అర్హుల జాబితా రూపొందిస్తాం. – సురేశ్ బాబు, ఎంపీడీవో

రేపటి నుంచి వార్డు సభలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అన్ని వార్డుల్లో ఈనెల 21 నుంచి 24 వరకు వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తరేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొన్న వారి జాబితాను సభల్లో వెల్లడిస్తామన్నారు. అలాగే కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు రాని వారు సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40, పుష్ప-2(తెలుగు)-10.00
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	డాకు మహారాజు (తెలుగు)- 10.10, 1.15, 4.20, 7.25, 10.30
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.45,4.30,7.25, 10.20
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్ -1.10,7.35 10.35 డాకు మహారాజు(తెలుగు)-4.30
స్క్రీన్-3	డాకుమహారాజు(తెలుగు)-11.00, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.10, 1.10, 4.10, 7.10, 10.10
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు)- 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ(హిందీ)-4.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ(హిందీ)-10.00
స్క్రీన్ -4	ఎమర్జెన్సీ(హిందీ)-12.00 ఆజాద్(హిందీ)-3.05, 10.15 పుష్ప-02(తెలుగు)-6.10
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,900	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్	74,650	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800